'రియల్' స్టార్...

# స్థైర్యం కోల్పోకూడదు..!

| | |
|---|---|
| పేరు | కె.ఇంద్రసేనారెడ్డి |
| హోదా | మేనేజింగ్ పార్ట్‌నర్, గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ |
| తొలి వెంచర్ | గంధంగూడ గ్రామం వద్ద 2004లో ప్రారంభించిన 'ఫీల్‌గుడ్ హోమ్స్' |
| సక్సెస్ మంత్ర | నేను చేపట్టిన ప్రాజెక్టుల్లో అత్యుత్తమ నాణ్యత, రాకెట్‌తో పోలిన వేగం, అద్దంలాంటి పారదర్శకత, సమయపాలన. |
| డ్రీమ్ ప్రాజెక్టు | గ్రేటర్ నగరానికే మణిహారంగా నిలిచే ఎత్తయిన భవన సముదాయాన్ని(టవర్) నిర్మించాలన్నది నా కల. దాంతోపాటే 300 ఎకరాల్లో ఆధునాతన సౌకర్యాలతో కూడిన ఒక ఫాం హౌజ్‌ను 2011లోగా పూర్తి చేయాలనే ప్రతిపాదనా ఉంది. |
| తరగని ఆస్తి | స్నేహితులు, వినియోగదారులతో నాకున్న సంబంధాలు, పరిచయాలు. |
| హాలిడే స్పాట్ | మైసూర్ దగ్గరలోని కూర్గ్... |
| ప్యాషన్ | నిన్నటి నేను కంటే.. ఈ రోజు నేనులో కొత్తదనాన్ని కోరుకోవడం... చేస్తున్న పనిని ఎంజాయ్ చేయడం. టీమ్‌ను మోటివేట్ చేయడం, రోజూ సక్సెస్‌కు, పర్సనాలిటీకి సంబంధించి పాఠాలు నేర్చుకోవడం. |
| స్ఫూర్తిదాతలు | నా తల్లిదండ్రులు. పంట చేతికి రావడం కోసం వారు పడే తాపత్రయం చూశాను. ఎండ, వానలు, చీడపురుగులు, పక్షుల బారిన పంట పడకుండా కంటికి రెప్పలా దాన్ని కాపాడే వారి పట్టుదల నాకు గుర్తుంది. |
| బిజినెస్ మంత్ర | నిర్దేశిత సమయంలో, అనుకున్న నాణ్యతతో, మనమిచ్చిన కమిట్‌మెంట్‌లో ఎలాంటి తేడా లేకుండా వినియోగదారుడికి ప్రాజెక్టును అందివ్వడం. |
| మాంద్యం పాఠం | భయంకరమైన తుఫాను, సునామీలు వచ్చాయి. వాటి ప్రభావం కొన్ని రోజులు ఉంది. అలాగే ఈ ఆర్థిక సంక్షోభ ప్రభావం కూడా కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. ఈ సమయంలో ధైర్యంగా ఉంటూ తోటి సిబ్బంది స్థైర్యాన్ని కోల్పోకుండా చూడాలి. మన ఖర్చులూ తగ్గించుకుంటే ఉపయోగకరం. |
| బలహీనతలు | ఇతర వృత్తుల్లో స్థిరపడిన వారందరూ 2005-07 మధ్య రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడంతో ఈ రంగంలో స్పెక్యులేషన్ నెలకొంది. మాంద్యంతో వారు కనుమరుగయ్యారు. నైపుణ్యం, దూరదృష్టి ఉన్న వారు మాత్రమే నేడు మిగిలారు. |
| ఆశయం | దేశంలోని అన్ని రాష్ట్ర రాజధానులకు నా సంస్థను విస్తరించడం. టాప్ 10 కంపెనీల్లో నా సంస్థ ఉండటం. |
| రియల్టీ భవిష్యత్తు | దేశ జనాభా రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. భూమి మాత్రం అంతే ఉంది. దీనిని పంచుకోగలం కానీ, కొత్తగా పెంచలేం. జనాభా పెరుగుతున్నన్ని రోజులూ రియల్టీకి ఢోకా లేదు. |

